రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్

- 11,40,770 మందికి రూ.2,009.61 కోట్లు
- ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.17,951
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ: రైల్వేలో పనిచేస్తున్న 11,40,770 మంది ఉద్యోగులకు 78 రోజుల ఉత్పాదకత ఆధారిత బోనస్ చెల్లింపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అద్భుత పనితీరును గుర్తిస్తూ ఈ బోనస్ కింద రూ.2,009.61 కోట్లు చెల్లించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం తెలిపింది. అర్హులైన రైల్వే ఉద్యోగులకు ఉత్పాదకత ఆధారిత బోనస్‌ను ప్రతి ఏడాది దుర్గా పూజ, దసరా సెలవులకు ముందు చెల్లిస్తారు. ఈ ఏడాది కూడా దాదాపు 11.40 లక్షల మంది నాన్‌గెజిటెడ్ రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనానికి సమానమైన ఉత్పాదకత ఆధారిత బోనస్ చెల్లిస్తున్నాం. రైల్వే పనితీరును మెరుగుపరిచేందుకు ఉద్యోగులను ప్రోత్సహించడానికి ఈ బోనస్ ప్రోత్సాహకంగా పనిచేస్తుంది” అని ప్రభుత్వం తెలిపింది. అర్హత ఉన్న ఒక్కో రైల్వే ఉద్యోగికి 78 రోజులకు చెల్లించే గరిష్ఠ మొత్తం రూ.17,951 అని పేర్కొంది. ఈ మొత్తాన్ని ట్రాక్ మెయింటెయినర్లు, లోకో పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ ‘సి’ సిబ్బంది వంటి వివిధ విభాగాల రైల్వే ఉద్యోగులకు చెల్లించనున్నారు.“2025–26లో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1,670 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేశాయి. దాదాపు 7.41 బిలియన్ మంది ప్రయాణికులను తరలించాయి” అని ప్రభుత్వం తెలిపింది.

సామాజిక సహాయ పథకానికి రూ.53వేల కోట్లు

- వికలాంగుల పింఛన్‌కు అర్హత 40 శాతానికి తగ్గింపు
- పుట్టినప్పటి నుంచే సాయం
- పింఛన్ పథకాల పేర్లు మార్పు

న్యూఢిల్లీ: జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం కొనసాగింపునకు 2026–27 నుంచి 2030–31 వరకు ఐదేళ్లకు రూ.53,428 కోట్ల కేటాయింపునకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. వికలాంగుల పింఛన్ అర్హత నిబంధనలు, సాయాన్ని సవరించింది. అధికారిక ప్రకటన ప్రకారం పథకానికి ‘ప్రధానమంత్రి సామాజిక సహాయత యోజన’గా పేరు మార్చనున్నారు. పింఛన్, కుటుంబ ప్రయోజన పథకాలకు కొత్త పేర్లు పెడతారు. సవరించిన నిబంధనల ప్రకారం వికలాంగుల పింఛన్ కింద 79 ఏళ్ల వరకు ఉన్నవారికి నెలకు రూ.375, 80 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారికి రూ.625 అందుతుంది. పింఛన్‌కు అవసరమైన కనీస వికలాంగత్వాన్ని 80 నుంచి 40 శాతానికి తగ్గించారు. కనీస వయసు నిబంధనను తొలగించడంతో పుట్టినప్పటి నుంచే అర్హత లభిస్తుంది. మార్గదర్శకాలు జారీ చేసిన మూడు నెలల్లో సవరించిన అర్హతలు, లబ్ధిదారుల పరిధి, సాయం రేట్లు అమల్లోకి వస్తాయి. వృద్ధులు, వితంతువుల పింఛన్లు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ప్రస్తుత రూపంలోనే కొనసాగుతాయి. 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 3.20 కోట్ల మంది లబ్ధి పొందుతారని అంచనా. ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్య పింఛన్ పథకానికి ‘ప్రధానమంత్రి వృద్ధావస్థ పింఛన్ యోజన’, ఇందిరాగాంధీ జాతీయ వితంతు పింఛన్ పథకానికి ‘ప్రధానమంత్రి విధవ పింఛన్ యోజన’గా పేర్లు మారనున్నాయి. ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పింఛన్ పథకం ‘ప్రధానమంత్రి దివ్యాంగజన్ పింఛన్ యోజన’, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ‘ప్రధానమంత్రి పరివార్ లాభ్ యోజన’గా మారనుంది.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హర్షం

మనతెలంగాణ/హైదరాబాద్: దివ్యాంగుల పెన్షన్ అర్హతకు అవసరమైన వైకల్యం 80 శాతం నుంచి 40 శాతానికి తగ్గించడం వల్ల అదనంగా 19.15 లక్షల మంది దివ్యాంగ లబ్ధిదారుల సంఖ్య పెరిగిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ నిబద్ధతకు ఈ సంస్కరణలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులపై పోలీసుల దమనకాండ

- ఢిల్లీ ఆందోళనలో పాల్గొన్న వారిని హింసించిన ఖాకీలు
- ఓ విద్యార్థిని వినికిడి శక్తిని కోల్పోయింది
- బాధితులతో కలిసి మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ ఆరోపణలు

మన తెలంగాణ/న్యూఢిల్లీ: దేశానికి విద్యార్థులే గొంతుక అని, ఆందోళన చేస్తున్న వారికి అడ్డుగా నిలవొద్దని కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో ఇటీవల జరిగిన ఆందోళనల్లో గాయపడిన కొందరు విద్యార్థులను రాహుల్ గాంధీ బుధవారం కలిశారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యూఐకి చెందిన వారు కూడా వారిలో ఉన్నారు. ఢిల్లీలోని 10, జనపథ్‌లో సోనియా గాంధీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడారు.. విద్యార్థులను హింసించిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని రాహుల్ స్పష్టం చేశారు. పోలీసు కానిస్టేబుల్ నుంచి ప్రధాని వరకు ఎవరు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిర్బంధ సమయంలో పోలీసులు అమానుషంగా వ్యవహరించారని, దాడి చేశారని కొందరు విద్యార్థులు ఆరోపించారు. ఉద్దేశ పూర్వకంగానే పోలీసులు తమను దూషిస్తూ, జననాంగాలపై కూడా కొట్టారని, తమకు పలు గాయాలయ్యాయని ఆరోపించార. సిఇసికి, ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు వరుసగా ఆందోళనలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద సంఖ్యలో ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని నగరానికి దూరంగా ఉన్న నిర్బంధ కేంద్రాలకు తరలించారు. ఆందోళనల్లో గాయపడిన విద్యార్థుల వివరాలను రాహుల్‌గాంధీ అడిగి తెలుసుకున్నారు. నిర్బంధ సమయంలో తమకు ఎదురైన పరిస్థితులను, పోలీసులు తమపై దాడి చేసిన తీరును విద్యార్థులు ఆయనకు వివరించారు. మీకందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఆందోళన చెందవద్దని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. విద్యార్థులను పార్టీ ‘సింహాలు’గా అభివర్ణించారు. ఓ విద్యార్థినిని ‘మన సింహం’ అంటూ పరిచయం చేశారు.. ఆమెపై దాడి చేసినా భయపడలేదని, ఆమె హృదయంలో ద్వేషం లేదని అన్నారు. ప్రజల గొంతుకకు ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అడ్డుగా నిలుస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులంతా మతం, కులం, లింగభేదం లేకుండా ఒక్కటిగా ఉన్నారని చెప్పారు. ఎవరూ ముస్లిం, హిందువు కాదని, కులం, లింగభేదం లేదని పేర్కొన్నారు. ఇదే భారత్, ఇదే హిందుస్తాన్ అని అన్నారు. గాయపడిన విద్యార్థులు భుజం భుజం కలిపి నిలబడాలని కోరారు. ఈ నిరసన ఒక్కరి గొంతు కాదని, భారత గొంతు అని పేర్కొన్నారు. విద్యార్థుల ముందు ఎవరూ నిలవలేరని అన్నారు. ప్రతి విద్యార్థి వీడియోలు తీసి ఆధారాలు భద్రపరచుకోవాలని, వాటిని తమకు పంపాలని రాహుల్ గాంధీ సూచించారు. ఘటన ముగిసిన తర్వాత న్యాయం జరుగుతుందని అన్నారు. విద్యార్థులపై దాడి చేసిన వారిపై నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ నుంచి చేయి చేసుకున్న ప్రతి కానిస్టేబుల్‌పైనా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్స్‌లో చేసిన పోస్టులోనూ ప్రజాస్వామ్య గొంతును అణచివేయాలనుకునేవారు చట్టాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. శాంతియుత నిరసన హక్కును ఎవరూ లాక్కోనివ్వబోమన్నారు. పోలీసులకు కూడా ప్రేమతో ఈ విషయం చెబుతున్నానని అన్నారు. ఈ సమావేశంలో ఓ విద్యార్థి మహాత్మా గాంధీకి ఇష్టమైన ‘వైష్ణవ జన తో’ భజనను వేణువుపై వాయించారు. ‘ద్వేషానికి ప్రేమతోనే సమాధానం ఇస్తాం’ అని చెప్పారు. ఓ విద్యార్థిని చెవికి గాయమై వినికిడి కోల్పోయానని, మరో విద్యార్థిని జననాంగాలపై కూడా దెబ్బలు తగిలాయని తెలిపారు.

రియాద్‌లో మళ్లీ పేలుళ్లు

హూతీల క్షిపణిని అడ్డుకున్న సౌదీ కూటమి

మనతెలంగాణ/రియాద్: సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో బుధవారం మళ్లీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని నివాసితులు తెలిపారు. రియాద్ వైపు హూతీలు ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకున్నట్లు సౌదీ నేతృత్వంలోని సైనిక కూటమి వెల్లడించింది. ఈ ఘటనలో ప్రాణనష్టం, నష్టం జరిగినట్లు వెంటనే సమాచారం లేదు. హూతీల నుంచి వెంటనే స్పందన రాలేదు. రియాద్, రాజధానికి ఆగ్నేయంగా ఉన్న ఖర్జ్ ప్రావిన్స్‌లో వైమానిక దాడుల హెచ్చరికలు జారీ చేసినట్లు సౌదీ పౌర రక్షణ శాఖ తెలిపింది. ప్రభుత్వ యాజమాన్యంలోని మిలిటరీ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరం ఖర్జ్‌లో ఉన్నాయి. భద్రతా కారణాలతో పేర్లు వెల్లడించని రియాద్ నివాసితులు తాజా పేలుళ్ల గురించి వివరించారు. హూతీల క్షిపణులు, డ్రోన్లను అడ్డుకోవడంలో సౌదీ ఎదుర్కొంటున్న ఇబ్బందులు తాజా పరిణామాలతో స్పష్టమయ్యాయని అధికారులు తెలిపారు. క్షిపణి నిరోధక వ్యవస్థలు తగ్గిపోతున్నాయని, సాయం కోసం మిత్రదేశాలను సంప్రదించినట్లు ప్రాంతీయ అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, హొడెయిడా ప్రావిన్స్‌లోని రాస్ ఇసా పోర్టు ప్రాంతంపై మంగళవారం జరిగిన వైమానిక దాడిలో ఇద్దరు మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారని హూతీల ఆధీనంలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది.

హైజాక్ బెదిరింపుతో జైపూర్‌కు మళ్లిన ఎయిర్ ఇండియా విమానం

మనతెలంగాణ/జైపూర్: హైజాక్ అలర్ట్ నేపథ్యంలో ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి ఢిల్లీ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ఏఐ2030ను బుధవారం ఉదయం జైపూర్‌కు మళ్లించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే అలర్ట్ తప్పని తేలినట్టు ఆ వర్గాలు పేర్కొన్నాయి. బోయింగ్ 7879 విమానం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 9.35 గంటలకు అత్యవసరంగా ల్యాండ్ అయింది. 10 నిమిషాల్లో విమానాన్ని ఐసొలేషన్ బేకు తరలించి భద్రతా తనిఖీలు చేపట్టినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. విమానం బెదిరింపు నేపథ్యంలో దిగుతున్నట్లు విమానాశ్రయ అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారని మాలవీయ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివ్ దయాల్ తెలిపారు.

రాష్ట్ర విద్యార్థులకు ఐదు ఇన్‌స్పైర్ అవార్డులు

విజేతలకు జపాన్‌లో సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో పాల్గొనే అవకాశం

మనతెలంగాణ/హైదరాబాద్: సైన్స్ రంగంలో రాష్ట్ర విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటారు. న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డులమానక్ ప్రదర్శనలో రాష్ట్ర విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా ఎంపికైన ప్రాజెక్టులలో తెలంగాణ నుంచి ఐదు ప్రాజెక్టులు జాతీయ స్థాయి గుర్తింపు పొందాయి. బుధవారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కేంద్ర విజ్ఞాన శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. జూబ్లీహిల్స్ భారతీయ విద్యాభవన్‌కు చెందిన శ్రీ వైష్ణవి గోవర్ధన, సూర్యాపేట ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్‌కు చెందిన కొల్లు మహిధర్, నగరంలోని విబిఎస్ దేవనార్ స్కూల్‌కు చెందిన రెహన్ రజ, పటాన్‌చెరు ఆరిజిన్ టెక్నో స్కూల్‌కు చెందిన చౌదపురి సాయి మేఘన, బీహెచ్ఇఎల్ భారతీయ విద్యాభవన్‌కు చెందిన ఎన్ పుర్నిత్‌రెడ్డి ఇన్‌స్పైర్ అవార్డులు అందుకున్నారు. విజేత విద్యార్థులకు జపాన్‌లో జరిగే ‘సకురా సైన్స్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్’లో పాల్గొనే అవకాశం లభించనుంది.

केनरा बैंक కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
सिंडिकेट Syndicate

అమ్మకం ప్రకటన
అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, కోయంబత్తూర్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టగా వాటిని కెనరా బ్యాంక్, సంబంధిత బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని (పట్టికలో తెలిపిన విధంగా) కెనరా బ్యాంక్ యొక్క అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, కోయంబత్తూర్ వారికి దిగువ తెలిపిన రుణగ్రహీతల నుండి బకాయి ఉన్న మొత్తం (దిగువ తెలుపబడినది) వసూలు చేయుటకు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును :

4. రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు మరియు చిరునామా : మెస్సర్స్ [illegible] ఫ్యాషన్, 57/1, కాసిపాలాయం రోడ్, విజయపురం పి ఓ, నల్లూరు, తిరుప్పూర్ - 641606. [illegible] రాజేష్ [illegible], నెం. 181, నారాయణస్వామి నగర్, 4వ ఎక్స్‌టెన్షన్, అమర్‌జోతి గార్డెన్, టి సి మార్కెట్, కంగేయం రోడ్, తిరుపూర్ - 641604. [illegible] రాజేష్ భర్త [illegible] రాజేష్, నెం. 181, నారాయణస్వామి నగర్, 4వ ఎక్స్‌టెన్షన్, అమర్‌జోతి గార్డెన్, టి సి మార్కెట్, కంగేయం రోడ్, తిరుపూర్ - 641604.
మొత్తం బకాయిలు 22.06.2026 : రూ.3,18,48,175/- (రూపాయలు మూడు కోట్ల పద్దెనిమిది లక్షల నలభై ఎనిమిది వేల ఒక వంద డెబ్బై ఐదు మాత్రమే)దానిపై తదుపరి వడ్డీ మరియు బ్యాంక్‌చే ఖర్చు చేయబడిన ఇతర అనుషంగిక ఛార్జీలు అదనం.

ఆస్తి వివరణ : ఐటెం నెం. 1 : హైదరాబాద్, హిమాయత్‌నగర్, స్ట్రీట్ నెం.8 లో గల 1174 చ.గ.ల విస్తీర్ణం మొత్తం భూమిలో 53.36 చ.గ.లలో 26 చ.గ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్యవాటాతో కలిపి కామన్ ఏరియాతో సహా, 1074 చ.అ.ల బిల్టప్ ఏరియాతో జిహెచ్‌ఎంసి నెం. 3-6-594 గల ఆవరణలో శారద గోపాలన్ అపార్ట్‌మెంట్స్ 4వ అంతస్తుపై జిహెచ్‌ఎంసి నెం. 3-6-594/401 గల భాగం, ఫ్లాట్ నెం. 401 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం. 401 భాగం, దక్షిణం : కారిడార్ & లిఫ్ట్, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : ఫ్లాట్ నెం. 402.
రిజర్వు ధర : రూ.47,50,000/- బయానా : రూ.4,75,000/- బిడ్ గుణాంకాలు : రూ. 1,00,000/-
బయానాను 30.10.2026న ఉ.11.00 గం.లలోగా లేదా అలోగా డిపాజిట్ చేయవలెను.
స్వాధీనతా స్థితి : లాంఛనప్రాయం నోటీస్ తేది: 07.10.2026

ఇ-వేలం తేది & సమయం : 30.10.2026
సమయం : ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషాల అపరిమిత కాల పొడిగింపుతో)
పైన తెలిపిన ఆస్తి తనిఖీ తేది & సమయం : 28.10.2026, సమయం : ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల మధ్య

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన ఇ-వేలం లింకును రిఫర్ చేయవలెను లేదా చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, కోయంబత్తూర్ (ఫోన్ నెం. 0422-2549459/ 2555655, మొబైల్ నెం.9489043584) ఇ-మెయిల్ : cb4712@canarabank.com వారిని ఏ పని రోజునైనా కార్యాలయ పని వేళల్లో సంప్రదించవలెను.
ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/
ప్రదేశం: కోయంబత్తూర్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
[illegible] సెంటర్, కూకట్‌పల్లి - 18915
2వ ఫ్లోర్, [illegible] కాంప్లెక్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072.

అప్పు చేసిన కారు ఇ-వేలము

క్రింద తెలిపిన మా రుణగ్రహీత వాహనమును "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలాగే" ఉన్నది ఉన్నట్లుగా ఎక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన్ని నిబంధనపై ఇ-వేలము వేయుట కొరకు ఇ-బిడ్లను కోరుచున్నాము. సదరు రుణగ్రహీతలు EMI's తిరిగి చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు వారు ఆ కారును స్వాధీనము చేసుకొన్నారు అది తేది : 22.10.2026న ఆన్‌లైన్ ద్వారా వేలం వేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు, ఖాతా నెం.	కారు వివరణ, రిజిస్ట్రేషన్ నెం./ మోడల్/ చాసిస్ నం./ ఇంజిన్ నం.	రిజర్వు ధర & ధరావత్తు	వేలము సమయము	కారు పరిశీలన కొరకు సంప్రదించవలసిన నెం.లు
1	శ్రీ [illegible] రాజేష్ ఖాతా నం. 44979531805	THAR LXT D MT 4WD 4S HT / DIESEL / TG08AM5747/ 2026/ MA1UJ4YK2T2B32845/ YKT4B45732 / 29,714 KM	Rs.13,80,000/- & Rs.1,38,000/-	11.00 AM To 11.30 AM	9553204444 [illegible] మేనేజ్‌మెంట్ సర్వీస్

ఇ-వేలము నియమ నిబంధనలు: (1) సదరు ఇ-వేలము "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలాగే" ఉన్నది ఉన్నట్లుగా ఎక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన్ని "ఆన్‌లైన్" ద్వారా నిర్వహించబడును. సదరు వేలము బ్యాంకు వారి ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ https://baanknet.com/ (PSB Alliance) పై నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలము బిడ్డు ఫారము (అనుబంధం-2, అనుబంధం-3), డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకము యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు పత్రము వెబ్‌పోర్టల్ https://baanknet.com/ (PSB Alliance)లో లభ్యమగును. 2) [illegible] 3) రిజర్వు ధరలోని 10% తేది: 21.10.2026న సా. 04.00 గంటలలోగా baanknet పోర్టల్ ద్వారా చెల్లించవలెను. [illegible] 4) [illegible] 5) [illegible] 6) [illegible] 7) తేది : 21.10.2026 వాహనమును ప్రదర్శించబడును. 8) రిజర్వు ధర రూ. 5,00,000/-ల వరకు ఉంటే బిడ్డు పెంపుదల రూ. 2,000/- గా మరియు రిజర్వు ధర రూ. 5,00,000/- పైగా ఉంటే రూ.5,000/-గా ఉండును. 9) ప్రతి 5 నిలకు ఒక్కసారి అపరిమిత పొడిగింపుతో వేలము పద్ధతి అర్థగంట ఉండును. 10) దాఖలు/ పాల్గొనుట కొరకు అవసరమైన అప్‌లోడింగ్ కొరకు/ KYC డాక్యుమెంట్లు/ EMD చెల్లింపు నిమిత్తం చివరి తేది మరియు సమయం: 21.10.2026న సా. 04.00 గంటల లోగా.
తేది: 15.10.2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SARB హైదరాబాద్-05172
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, 2వ అంతస్తు, TGSRTC కమ్యూటర్ అమినిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్.
ఫోన్: 040-24651352. ఇ మెయిల్: sbi.05172@sbi.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడు నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కుదువ/ తనఖాపెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా భౌతిక స్వాధీనము చేసుకొని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి బకాయి ఉన్న మొత్తం తేది: 13.10.2026 నాటికి రూ.38,22,280.00 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల రెండు వందల ఎనభై మాత్రమే) + 14.10.2026 నుండి తదుపరి వడ్డీ మరియు దానిపై ఖర్చులు మరియు వ్యయాలను రుణగ్రహీత : శ్రీమతి దుద్దుకూరు పద్మజ, భర్త డి హరినాథ్, నివాసం మరియు వ్యాపార చిరునామా: 26/బి, గ్రౌండ్ ఫ్లోర్, 6వ బ్లాక్, జనప్రియ అపార్ట్‌మెంట్స్, ఎస్ఎస్ కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్-500035 మరియు ఇం.నం.241బి/8వ బ్లాక్, జనప్రియ అపార్ట్‌మెంట్, సరూర్‌నగర్, ఆర్.ఆర్. జిల్లా-500035 వారి నుండి రాబట్టుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే ఉన్నది ఉన్నట్లుగా ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన తేది: 04.11.2026 న అమ్మబడును.

తెలిసిన బాకీల్లు రుణ భారములతో స్థిరాస్తి సంక్షిప్త వివరణ:
ఆస్తి ఐడి : SBIN2099402
తెలిసిన బాకీల్లు రుణ భారములు ఏవైనా ఉంటే - లేవు
శ్రీమతి దుద్దుకూరు పద్మజ భర్త శ్రీ దుద్దుకూరు హరినాథ్ పేరున రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.6558/2022 తేదీ.07.12.2022 ప్రకారం ఆర్.ఆర్. జిల్లా, సరూర్‌నగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నమోదైన ఆర్.ఆర్. జిల్లా, ఎల్‌బి నగర్ సర్కిల్-3 (గతంలో గడ్డిఅన్నారం మున్సిపాలిటీ క్రింద), జిహెచ్‌ఎంసి పరిధిలో సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, గడ్డిఅన్నారం గ్రామం, పి & టీ కాలనీ వద్దగల సర్వే నం.245 మరియు 246 లలో ప్లాట్ నం.3/సిపై ఇంటి నం.10-1/6 గల 253 చ.గ.లలో 22 చ.గ.ల విస్తీర్ణం భూమి యొక్క అవిభాజ్యవాటాతో పాటు సెల్లార్ ఫ్లోర్‌లో 80 చ.అ.ల కారు పార్కింగ్ ఏరియా మరియు 950 చ.అ.ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) కలిగిన ఇం.నం.13-10-1/6/301 (పిటిఐఎన్ నం.1031319656) కర్ర నిలయం లోని 3వ అంతస్తు, ఫ్లాట్ నం.301 యావత్తు. సరిహద్దులు : మొత్తం భూమి సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.సి/డి, దక్షిణం : ప్లాట్ నం.సి/బి, తూర్పు : 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నం.సి/ఏ మరియు సి. ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : కారిడార్ మరియు స్టెయిర్‌కేస్. కార్‌పార్కింగ్ సరిహద్దులు: ఉత్తరం: వాచ్‌మన్ బాత్‌రూమ్, దక్షిణం: డ్రైవ్ వే, తూర్పు: డ్రైవ్ వే, పడమర: ప్రహరీ గోడ.
రిజర్వు ధర : రూ. 30,00,000/- బయానా : రూ. 3,00,000/- బిడ్డు పెంపుదల : రూ. 25,000/-
ఇ-వేలం తేది & సమయం : 04.11.2026 న మ. 1.00గం.ల నుండి మ.3.00 గం.ల వరకు, ప్రతి 10 ని.ల అపరిమిత పొడిగింపులతో.
బయానా చివరి తేది & సమయం: 04.11.2026 న మ.3.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ : 26.10.2026 నుండి 31.10.2026 వరకు (ఉ.10.00 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు - ముందస్తు అనుమతితో)

గమనిక : ఆస్తి వినియోగం లేదా అభివృద్ధిపై ప్రభావం చూపే ఏవైనా అనుభోగ హక్కులు, రాకపోకల హక్కులు లేదా ఇతర సేవా హక్కులు ఆస్తికి వర్తిస్తాయేమో కొనుగోలుదారు తప్పక నిర్ధారించుకోవాలి. అటువంటి పరిమితులకు బ్యాంకు బాధ్యత వహించదు.
ఆస్తి ఆక్రమణలకు గురికాకుండా ఉందో లేదో కొనుగోలుదారు స్వయంగా నిర్ధారించుకోవాలి.
ఏ కారణం చేతనైనా వేలం రద్దయితే, కొనుగోలుదారుకు చెల్లించిన బిడ్ మొత్తాన్ని తిరిగి పొందడం తప్ప, వడ్డీ లేదా అదనపు పరిహారం పొందే అవకాశం ఉండదు.
ఇ-వేలం బ్యాంకు ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com ద్వారా నిర్వహించబడుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం వెబ్‌సైట్‌లో తమను తాము నమోదు చేసుకోవాలి మరియు https://www.baanknet.com లోని మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ముందస్తు డిపాజిట్ జమ చేయాలి.
లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సె బిడ్డింగ్ నిబంధనలు & షరతులు మొదలైన వాటికి సంబంధించి సహాయం అవసరమైన ఆసక్తి గల బిడ్డర్లు https://www.baanknet.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.
అమ్మకానికి సంబంధించిన పూర్తి నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి బ్యాంకు ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.baanknet.com లోని లింక్‌ను చూడండి.
వివరాల కోసం: శ్రీ ఆర్. లోగనాథన్, మేనేజర్, మొబైల్ నం. 9840589762 & శ్రీ నరేంద్ర కుమార్ గర్గం, చీఫ్ మేనేజర్, మొబైల్ నం. 7893138181.
తేది: 13.10.2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

पंजाब नैशनल बैंक punjab national bank
(A Government of India Undertaking)
ఎఆర్ఎంబి హైదరాబాద్: ఫ్లాట్ నం. 3, మొదటి అంతస్తు, రీజెన్సీ ప్లాజా, ఫ్లాట్ నం. 3, ఇంటి నం. 7-1-450/ఆర్‌పి/3/1/ఎ, మైత్రీ విహార్ ఏరియా, అమీర్‌పేట్, హైదరాబాద్ 500 016 ఇ-మెయిల్: cs4732@pnb.co.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) క్రింద చదవబడే విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్‌వారి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదిన ""ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు బయానా నిర్ణయించబడినది. అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు దిగువ తరువాతి షరతులకు లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్

లాట్ నెం.	బ్రాంచ్ పేరు ఖాతా పేరు రుణగ్రహీత/ ఖాతా పేరు & చిరునామాలు	తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ /యజమాని పేరు (ఆస్తుల /తనఖాదారులు)	ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) SARFAESI యాక్ట్, 2002లోని నోటీసు 13(2) క్రింద బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా నోటీసు తేది డి) స్వాధీనతా స్వభావం లాంఛన ప్రాయంగా/ భౌతికముగా/ నిర్మాణాత్మకముగా	ఎ) రిజర్వు ధర బి) బయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది / సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన బాకీల్లు రుణభారాల వివరాలు
1	ముషీరాబాద్ హైదరాబాద్ (200700) ఖాతా పార్క్ చేయబడింది ఎఆర్ఎంబి, హైదరాబాద్ (473200) మెస్సర్స్ తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ 1-16-212/64/24, 1వ అంతస్తు ఎంసిహెచ్ కాలనీ, శ్రీ హనుమంతుని ఆలయం దగ్గర, వెస్ట్ పార్సిగుట్ట, హైదరాబాద్-500020 శ్రీ కుసుమ చైతన్య 2-78/9, సర్వే నం. 101/3, [illegible] నగర్, వంజిరి రోడ్, కాగజ్‌నగర్, కుమురం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లా, తెలంగాణ-504296 పాశికంటి జయప్రద 5-132, పోలీస్ స్టేషన్ వీధి, నెక్కొండ మండలం వరంగల్, తెలంగాణ-506122 శ్రీమతి కంజెర్ల సుందరమ్మ @ లక్ష్మీ నర్సమ్మ భర్త కె.ప్రేమ్ దాస్ 1411-565, జన్సీపురా, మంగళ్‌హాట్ ఈస్ట్, హైదరాబాద్-500006.	ఆస్తి నం.1: ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన కన్వర్షన్ నం. అ/5124/ 2019, తేదీ 27.12.2019. ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన భూమి కన్వర్షన్ నం. అ/5125/2019 తేది 27.12.2019, మంచిర్యాల సబ్ జిల్లా, ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా, 533 చ.గ.లు లేదా 445.64 చ.మీ.ల. ఓపెన్ ప్లాట్ ఏరియా, ప్లాట్ నం. 4, సర్వే నం. 419/1, 420 (భాగము), ప్రొసీడింగ్ ఫైల్ నం. అ1/478/2020 తేది 13.11.2021, కమిషనర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ మంచిర్యాల్ జిల్లా, మందమర్రి రెవెన్యూ మండలం, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో (డిటిసిపి ఆమోదిత లేఔట్ నం. సి. నం. 2797/2020/డబ్ల్యు & టి.ఎల్.పి. నం. 268/2020/డబ్ల్యు) కోడ్ నం. 119, తిమ్మాపూర్ గ్రామంవద్ద ఆస్తి కలదు. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.2 దక్షిణం: ఇతరుల భూమి, తూర్పు: ప్లాట్ నం.20, పడమర: మంచిర్యాల నుండి బొక్కల గుట్ట వరకు 50' వెడల్పు రోడ్డు. ఆస్తి యజమాని : శ్రీ కుసుమ చైతన్య	ఎ) 30.03.2026 బి) రూ.9,45,78,362.25 (రూపాయలు తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 28.03.2026 నుండి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 30.06.2026 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా	A) Rs.34,66,000 B) Rs.3,46,600/- C) Rs.50,000/-	03-11-2026 11:00 AM to 04:00 PM	అధీకృత అధికారికి తెలిసినంత వరకు ఎటువంటి బాకీల్లు రుణభారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కి పూర్వమే క్షుణ్ణముగా విచారించు కొనవలెను.
		ఆస్తి నం.2: ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన కన్వర్షన్ నం. అ/5124/ 2019, తేది 27.12.2019. ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన భూమి కన్వర్షన్ నం. అ/5125/2019 తేది 27.12.2019, మంచిర్యాల సబ్ జిల్లా, ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా, 416 చ.గ.లు లేదా 347.81 చ.మీ.ల. ఓపెన్ ప్లాట్ ఏరియా, ప్లాట్ నం. 2, సర్వే నం. 419/1, 420 (భాగము), ప్రొసీడింగ్ ఫైల్ నం. అ1/478/2020 తేది 13.11.2021, కమిషనర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ మంచిర్యాల్ జిల్లా, మందమర్రి రెవెన్యూ మండలం, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో (డిటిసిపి ఆమోదిత లేఔట్ నం. సి. నం. 2797/2020/డబ్ల్యు & టి.ఎల్.పి. నం. 268/2020/డబ్ల్యు) కోడ్ నం. 119, తిమ్మాపూర్ గ్రామంవద్ద ఆస్తి కలదు. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.3 దక్షిణం: ప్లాట్ నం.1, తూర్పు: ప్లాట్ నం.19, పడమర: మంచిర్యాల నుండి బొక్కల గుట్ట వరకు 50' వెడల్పు రోడ్డు. ఆస్తి యజమాని : శ్రీ కుసుమ చైతన్య	ఎ) 30.03.2026 బి) రూ.9,45,78,362.25 (రూపాయలు తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 28.03.2026 నుండి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 30.06.2026 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా	A) Rs.27,10,000/- B) Rs.2,71,000/- C) Rs.50,000/-	03-11-2026 11:00 AM to 04:00 PM	అధీకృత అధికారికి తెలిసినంత వరకు ఎటువంటి బాకీల్లు రుణభారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కి పూర్వమే క్షుణ్ణముగా విచారించు కొనవలెను.
		ఆస్తి నం.3: ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన కన్వర్షన్ నం. అ/5124/ 2019, తేది 27.12.2019. ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన భూమి కన్వర్షన్ నం. అ/5125/2019 తేది 27.12.2019, మంచిర్యాల సబ్ జిల్లా, ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా, 451 చ.గ.లు లేదా 377.08 చ.మీ.ల. ఓపెన్ ప్లాట్ ఏరియా, ప్లాట్ నం. 3, సర్వే నం. 419/1, 420 (భాగము), ప్రొసీడింగ్ ఫైల్ నం. అ1/478/2020 తేది 13.11.2021, కమిషనర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ మంచిర్యాల్ జిల్లా, మందమర్రి రెవెన్యూ మండలం, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో (డిటిసిపి ఆమోదిత లేఔట్ నం. సి. నం. 2797/2020/డబ్ల్యు & టి.ఎల్.పి. నం. 268/2020/డబ్ల్యు) కోడ్ నం. 119, తిమ్మాపూర్ గ్రామంవద్ద ఆస్తి కలదు. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.3 దక్షిణం: ఇతరుల భూమి, తూర్పు: ప్లాట్ నం.20, పడమర: మంచిర్యాల నుండి బొక్కల గుట్ట వరకు 50' వెడల్పు రోడ్డు. ఆస్తి యజమాని : శ్రీమతి పాశికంటి జయప్రద	ఎ) 30.03.2026 బి) రూ.9,45,78,362.25 (రూపాయలు తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 28.03.2026 నుండి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 30.06.2026 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా	A) Rs.29,34,000/- B) Rs.2,93,400/- C) Rs.50,000/-	03-11-2026 11:00 AM to 04:00 PM	అధీకృత అధికారికి తెలిసినంత వరకు ఎటువంటి బాకీల్లు రుణభారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కి పూర్వమే క్షుణ్ణముగా విచారించు కొనవలెను.
		ఆస్తి నం.4: ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన కన్వర్షన్ నం. అ/5124/ 2019, తేది 27.12.2019. ఆర్‌డిఓ, మంచిర్యాల చే జారీచేయబడిన భూమి కన్వర్షన్ నం. అ/5125/2019 తేది 27.12.2019, మంచిర్యాల సబ్ జిల్లా, ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా, 444 చ.గ.లు లేదా 371.22 చ.మీ.ల. ఓపెన్ ప్లాట్ ఏరియా, ప్లాట్ నం. 4, సర్వే నం. 419/1, 420 (భాగము), ప్రొసీడింగ్ ఫైల్ నం. అ1/478/2020 తేది 13.11.2021, కమిషనర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ మంచిర్యాల్ జిల్లా, మందమర్రి రెవెన్యూ మండలం, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో (డిటిసిపి ఆమోదిత లేఔట్ నం. సి. నం. 2797/2020/డబ్ల్యు & టి.ఎల్.పి. నం. 268/2020/డబ్ల్యు) కోడ్ నం. 119, తిమ్మాపూర్ గ్రామంవద్ద ఆస్తి కలదు. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.5 దక్షిణం: ప్లాట్ నం.3, తూర్పు: ప్లాట్ నం.17, పడమర: మంచిర్యాల నుండి బొక్కల గుట్ట వరకు 50' వెడల్పు రోడ్డు. ఆస్తి యజమాని : శ్రీమతి పాశికంటి జయప్రద	ఎ) 30.03.2026 బి) రూ.9,45,78,362.25 (రూపాయలు తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 28.03.2026 నుండి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 30.06.2026 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా	A) Rs.28,88,000/- B) Rs.2,88,800/- C) Rs.50,000/-	03-11-2026 11:00 AM to 04:00 PM	అధీకృత అధికారికి తెలిసినంత వరకు ఎటువంటి బాకీల్లు రుణభారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కి పూర్వమే క్షుణ్ణముగా విచారించు కొనవలెను.
		ఆస్తి నం.5: శ్రీ కుసుమ చైతన్య తండ్రి శ్రీ కుసుమ చక్రపాణి పేరున ఆస్తి గల ఆసిఫాబాద్ సబ్ జిల్లా, ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఖాతా నం.438, పాస్‌బుక్ నం.T16060140311, ఎకరాలు 1-30 హెక్టార్లు (ఎకరాలు 1-75 సెంట్లు) లేదా 1.30 గుంటలు మెట్ట వ్యవసాయ భూమి ప్రాంతం, సర్వే నం.101/3, కొమరంభీమ్ (ఆసిఫాబాద్) జిల్లా, కాగజ్‌నగర్ రెవెన్యూ మండలం, వంజిరి గ్రామ పంచాయతీ పరిధిలో కోడ్ నం.133, వంజిరి గ్రామం, డోర్ నం.2-78/9 వద్దగల ఆస్తి యావత్తు. సరిహద్దులు: (ఎకరాలు 1.40 సెంట్ల విస్తీర్ణం కోసం), ఉత్తరం: ఎస్ మోహన్ & ఎస్ కుమార్ భూమి, దక్షిణం: కునులే బాపు భూమి, తూర్పు: సిడ్డే సోమయ్య భూమి, పడమర: రోడ్డు, సరిహద్దులు: (ఎకరాలు 0.35 సెంట్ల విస్తీర్ణం కోసం), ఉత్తరం: కునులే బాపు భూమి, దక్షిణం: రత్నం కారు & భూమి సిడ్డే దుర్గయ్య భూమి, తూర్పు: రోడ్డు, పడమర: మడిపల్లి లింగయ్య భూమి.	ఎ) 30.03.2026 బి) రూ.9,45,78,362.25 (రూపాయలు తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 28.03.2026 నుండి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 25.06.2026 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా	A) Rs.1,90,00,000/- B) Rs.19,00,000/- C) Rs.1,00,000/-	03-11-2026 11:00 AM to 04:00 PM	అధీకృత అధికారికి తెలిసినంత వరకు ఎటువంటి బాకీల్లు రుణభారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కి పూర్వమే క్షుణ్ణముగా విచారించు కొనవలెను.
		ఆస్తి నం.6: శ్రీమతి కంజెర్ల సుందరమ్మ అలియాస్ లక్ష్మీ నర్సమ్మ భర్త ప్రేమ్ దాస్ పేరున తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, మంగళ్‌హాట్, జన్సీ చౌరస్తా వద్ద 327.41 చ.గ.లు (399.41 చ.గ.ల మొత్తంలో) విస్తీర్ణంతో మున్సిపల్ నెం.14-11-565 గల ఇం.నెం.లోని ఉత్తరం పడమర భాగం యావత్తు. ఆస్తి సరిహద్దులు : ఉత్తరం : రోడ్డు, దక్షిణం: జంగయ్యకు చెందిన భూమి/ ఆస్తి నెం.14-11-569, తూర్పు: కమలమ్మ భూమి/ ఆస్తి నెం.14-11-567, పడమర: నర్సమ్మ దాయ ఇల్లు/ ఇం.నెం.14-11-565 భాగము.	ఎ) 30.03.2026 బి) రూ.9,45,78,362.25 (రూపాయలు తొమ్మిది కోట్ల నలభై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై రెండు మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు, తేది: 28.03.2026 నుండి ఏవైనా మొత్తాలు చెల్లిస్తే వాటిని మినహాయించబడును సి) 30.06.2026 డి) లాంఛనప్రాయంగా స్వాధీనతా	A) Rs.2,95,00,000/- B) Rs.29,50,000 /- C) Rs.1,00,000/-	03/11/2026 11:00 AM to 04:00 PM	అధీకృత అధికారికి తెలిసినంత వరకు ఎటువంటి బాకీల్లు రుణభారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కి పూర్వమే క్షుణ్ణముగా విచారించు కొనవలెను.

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: సదరు అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు & తరువాతి దిగువ నిబంధనలకు లోబడియుండును. 1) ఆస్తులు "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" "ఉన్నది ఉన్నట్లుగా" "ఏది ఎలా ఉందో అది అలా" ప్రాతిపదికన విక్రయించబడును. 2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి సమాచారం మేరకు తెలుపబడినవి, కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వదిలివేసిన వాటికి జవాబుదారి కాదు. 3) అమ్మకం వెబ్‌సైట్: https://baanknet.com వద్ద ఏర్పాటు చేయబడిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా తేది: 03.11.2026న ఉ. 11.00 గంటలకు దిగువ సంతకందారుచే నిర్వహించబడును. 4) అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు https://baanknet.com & www.pnbindia.in ను రిఫర్ చేయగలరు.
తేది: 14.10.2026, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్